**పత్రికాప్రకటన-2**

**ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు**

విజయనగరం, ఆగస్ట్ 15: విజయనగరం స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో బుధవారం 72వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మాత్యులు . గంటా శ్రీనివాసరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనాన్ని స్వీకరించారుముందుగా శాంతి కపో .తాలను ఎగుర వేసిన మంత్రివర్యులు తన స్వాతంత్ర దినోత్సవ సందేశాన్ని అందించారు .

వేడుకలలో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయిసాం .స్కృతిక కార్యక్రమాలను మంత్రివర్యులు అధికారులు ఉత్తమ కార్యక్రమాలకు బహుమతులను ప్రకటించారుమూడు రంగుల జెండా . అనే నృత్య ప్రదర్శన గావించిన విజయనగరం సెంట్ మేరీస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రధమ బహుమతికి ఎంపిక అయిందికొండవెలగాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థ .ులు ప్రదర్శించిన భరత మాత కన్న బిడ్డలం అనే నృత్య గీతం రెండవ బహుమతి ని అందుకుంది. మేము ఇండియన్స్ అనే నృత్య గీతం ప్రదర్శించిన ద్వారకామాయి బ్లైండ్ పాఠశాల విద్యార్థులు మూడవ బహుమతి గెలుచుకున్నారు .ఆదిత్య ఇంగ్లీష్ మీడియం పాఠశాల వారిచే ప్రదర్శించబడిన ఆర్మీ మ్యాన్ అనే మిక్సిడ్ సాంగ్ కు కన్సోలేషన్ బహుమతిని అందించారు.

**ఉత్తమ శకటాల ప్రదర్శన కు బహుమతులు:**

స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా వివిధ శాఖల అభివృద్ధిని తెలియజేస్తూ ప్రదర్శించిన శకటాల ప్రదర్శనలో ఉత్తమ ప్రధమ బహుమతిని డిఆర్డిఏ అందుకోగా, రెండవ బహుమతిని జిల్లా అటవీశాఖ, మూడవ బహుమతి పశుసంవర్ధక శాఖకు లభించాయి. .

**ఆస్తులపంపిణీ:**

72వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా వివిధ శాఖలు వారివారి స్టాళ్లను ఏర్పాటుచేసి లబ్ధిదారులకు లబ్ధి చేకూర్చే పరికరాలను ఆస్తులను పంపిణీ చేశారు అందులో భాగంగా .8,343 మంది లబ్ధిదారులకు సుమారు 89 కోట్ల రూపాయలు లబ్ధి చేకూర్చడం జరిగిందిఈ ఆస్తులను జిల్లా ఇన్చార్జి మంత్రి వర్యులు గంటా శ్రీనివాసరావు చేతుల మీదగా . లబ్ధిదారులకు అందజేశారు. డీఆర్డీఏ ద్వారా 6,576 మంది లబ్ధిదారులకు రూ.30.22 కోట్ల స్త్రీనిది చెక్కును, 1,183 మంది లబ్ధిదారులకు రూ.52.50 కోట్ల బ్యాంకు లింకేజీ చెక్కును మంత్రివర్యులు అందజేశారుఅదేవిధంగా గృహనిర్మాణ శాఖ . ద్వారా ఏడు లక్షల రూపాయల విలువగల3 గృహాలను ముగ్గురు లబ్ధిదారులకు అందజేశారు .వ్యవసాయ శాఖ ద్వారా రూ.43లక్షలు, ఏపీఎంఐపీ ద్వారా రూ.2 లక్షలు విలువగల పరికరాలను 11 మంది లబ్ధిదారులకు అందజేశారుఒక లక్ష . రూపాయలతో ఐదుగురు లబ్ధిదారులకుగొర్రెల షెడ్లను ఏర్పాటు చేయటానికి లబ్ధి చేకూర్చారు మత్స్య శాఖ ద్వారా .29 లక్షల రూపాయల విలువగల ఫిషింగ్ టూల్ కిట్లను 62 మంది లబ్ధిదారులకు అందజేశారు వయోవృద్ధులు విభిన్న . ప్రతిభావంతుల శాఖ ద్వారా 210 మందికి ట్రైసైకిళ్లు, వినికిడి పరికరాలు, వివాహ ప్రోత్సాహకాలను రూ.44 లక్షలతో అందజేశారు బీసీ కార్పొరేషన్ ద్వారా .59 మందికి కోటి రూపాయల విలువగల పరికరాలను అందజేయడం జరిగింది . సాంఘిక సంక్షేమ శాఖ ద్వారారూ.75 లక్షలు తో అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి, కులాంతర వివాహక ప్రోత్సాహకం, కార్పొరేట్ కళాశాల పథకాలతో వంద మందికి లబ్ధి చేకూర్చడం జరిగింది ఎస్సీ కార్పొరేషన్ ద్వారా .134 మంది లబ్ధిదారులకు రూ.2.77 కోట్లతో ట్రాక్టర్లు, ఆటోలు, చిన్న వ్యాపారాలకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

ఈ కార్యక్రమాలలో జిల్లా కలెక్టర్ డాక్టర్ హరి జవహర్ లాల్, సంయుక్త కలెక్టర్ వెంకటరమణారెడ్డి, ఎస్పీ పాలరాజు, జిల్లా పరిషత్ చైర్పర్సన్ డాక్టర్ శోభ స్వాతిరాణి, శాసన మండలి సభ్యులు ద్వారపురెడ్డి జగదీష్, గాదె శ్రీనివాసులు నాయుడు, శాసనసభ్యులు మీసాల గీత, డాక్టర్ కె ఏ నాయుడు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బినరసింగరావు., జిల్లా అధికారులు పాల్గొన్నారు.

---

జారీ: జిల్లా పౌరసంబంధాల అధికారి, విజియనగరం